ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కొత్త విత్తన చట్టం కింద, సాంప్రదాయ విత్తన రకాలపై ఎలాంటి ఆంక్షలు ఉండవని రైతుల హక్కులు పూర్తిగా సురక్షితమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

2. భారత్-రష్యా ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాన్ని వేగవంతం చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు.

3. పటిష్టమైన, సమానత్వంతో కూడిన ఆరోగ్య వ్యవస్థలను నిర్మించేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పునరుద్ఘాటించారు.

4. మహిళల ఆసియా కప్ క్రికెట్ లో నిన్న రాత్రి దుబాయ్ లో జరిగిన మొదటి సెమీ-ఫైనల్ లో భారత్ 40 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించింది.

--------------------------------

**SHIVRAJ - SEED ACT**

ప్రతిపాదిత కొత్త విత్తన చట్టం కింద, సాంప్రదాయ విత్తన రకాలపై ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుల హక్కులు పూర్తిగా సురక్షితమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో ప్రతిపాదిత కొత్త విత్తన చట్టంపై దేశవ్యాప్తంగా ఉన్న రైతు సంఘాల నాయకులతో జరిగిన సంప్రదింపుల సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ప్రస్తుత విత్తన చట్టాన్ని 1966లో రూపొందించగా, విత్తన నియంత్రణ ఉత్తర్వులు 1983లో అమల్లోకి వచ్చాయని మంత్రి తెలిపారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, బాధ్యతలను

నిర్ధారించడంలో ఉన్న లోపాలు, కొత్తగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రస్తుత వ్యవస్థ సరిపోదని శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**VP - UT VISIT**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు, రేపు దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూలలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా, ఉపరాష్ట్రపతి సిల్వస్సాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ కళాశాలలో జరిగే బహిరంగ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సిల్వస్సాలోని స్వామి వివేకానంద విద్యా మందిర్, నమో వైద్య విద్య పరిశోధన సంస్థ, డామన్ లో ఇటీవల ప్రారంభించిన నమో ఆసుపత్రి వంటి కీలక సంస్థలను సందర్శిస్తారు. డామన్ నైట్ మార్కెట్, రామసేతు సీఫ్రంట్, నమోపథ్ సీఫ్రంట్ వంటి ముఖ్యమైన పర్యాటక, అభివృద్ధి ప్రదేశాలను సిపి రాధాకృష్ణన్ సందర్శిస్తారు.

**NSD**

**-------------------------**

**GOYAL RUSSIAN COUNTERPART**

భారత్-రష్యా ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాన్ని వేగవంతం చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. 2030 నాటికి ఇరు దేశాలు ద్వైపాక్షిక వాణిజ్యంలో 100 బిలియన్ డాలర్లు, ఇరు దేశాల మధ్య పెట్టుబడులలో 50 బిలియన్ డాలర్ల మార్కును సాధించే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. నిన్న న్యూఢిల్లీలో రష్యా పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రి ఆంటోన్ అలీఖానోవ్ తో కలిసి ఇన్నోప్రోమ్ ఇండియా 2026 సమావేశానికి సహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇరు దేశాధినేతలు నిర్దేశించిన లక్ష్యాలు ఆయా దేశాల ప్రభుత్వాలు, వ్యాపారాల పనితీరును అంచనా వేస్తాయని అన్నారు. జలచర ఉత్పత్తులు, కూరగాయలు, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, తదితర ఉత్పత్తులతో రష్యాకు దేశ ఎగుమతులు గణనీయంగా పెరిగాయని పీయూష్ గోయల్ అన్నారు.

**NSD**

**-------------------------**

**BRICS SUMMIT**

18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రేపు న్యూఢిల్లీలోని భారత మండపంలో ప్రారంభం కానుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో బ్రెజిల్, చైనా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, భారత్, ఇరాన్, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, యూఏఈ సహా పదకొండు ప్రధాన అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొంటాయి. "స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే ఇతివృత్తంతో ఈ ఏడాది సమావేశం జరగనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అబుదాబి యువరాజు షేక్ ఖలీద్ బిన్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, ఇథియోపియా ప్రధానమంత్రి అబియ్ అహ్మద్ అలీతో సహా ప్రపంచ నాయకులు ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు.

**NSD**

**--------------------------**

**BRICS BRAZIL FOREIGN MINISTER**

18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వీరా న్యూఢిల్లీకి చేరుకున్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా భారత్, బ్రెజిల్ మధ్య సుదీర్ఘమైన స్నేహ సంబంధాలున్నాయని, గ్లోబల్ సౌత్ అంతటా సహకారాన్ని పెంపొందించడంలో ఇరుదేశాలు ఉమ్మడి నిబద్ధతతో పనిచేస్తున్నాయని మంత్రిత్వ శాఖ ఉద్ఘాటించింది.

**NSD**

**--------------------------**

**IMF INDIA**

ప్రపంచ అభివృద్ధికి భారత్ ఒక కీలక చోదక శక్తి అని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అభివర్ణించింది. రెండవ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి చెంది, తమ అంచనాలను ఇతర పరిశీలకుల ఏకాభిప్రాయాన్ని అధిగమించిందని IMF తెలిపింది. ఇంధన ధరల భారం పెరిగినప్పటికీ, ఊహించిన దానికంటే మెరుగైన ఆర్థిక వ్యవస్థ పనితీరుకు సేవలు,

ఎగుమతులు తోడ్పడ్డాయని IMF కమ్యూనికేషన్ల విభాగం డైరెక్టర్ జూలీ కోజాక్ అన్నారు. భారతదేశ తాజా జీడీపీ విడుదలలో కొత్త పారిశ్రామిక ఉత్పత్తి సూచిక, కొత్త ఉత్పత్తిదారుల ధరల సూచిక శ్రేణిని చేర్చినట్లు కోజాక్ తెలిపారు. ఈ మార్పులు దేశ జీడీపీ అంచనాలను మెరుగుపరుస్తాయని కోజాక్ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న చమురు ధరల ప్రభావాన్ని కూడా తాము పర్యవేక్షిస్తున్నామని IMF పేర్కొంది.

**NSD**

-------------------------

**NADDA - WHO SESSION**

పటిష్టమైన, సమానత్వంతో కూడిన ఆరోగ్య వ్యవస్థలను నిర్మించేందుకు, ప్రాంతీయ భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, ఉమ్మడిగా కృషి చేసేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పునరుద్ఘాటించారు. తైమూర్-లెస్టేలోని డిలిలో జరిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ కమిటీ 79వ సమావేశంలో మంత్రి దృశ్య మాధ్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత్ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేస్తూ, నాణ్యమైన సేవలను విస్తరిస్తోందని అన్నారు. ప్రభుత్వం వినూత్న, సరళమైన విధానాలను అవలంబిస్తోందని పేర్కొన్నారు. మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం టెలికన్సల్టేషన్లు, రెఫరల్స్, నిరంతర సంరక్షణను సులభతరం చేసేందుకు ఈ-సంజీవని వంటి వేదికలను వినియోగిస్తోందని తెలిపారు. భౌగోళిక అడ్డంకులను అధిగమించేందుకు భారత్ సాంకేతికతను వినియోగించుకుంటోందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**SHIVRAJ -DILRMP 3.0**

డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణ కార్యక్రమం 3.0 కార్యాచరణ మార్గదర్శకాలను కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ పౌరులు, రైతులు, ఆస్తి యజమానుల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడంలో DILRMP 3.0 ఒక నిర్ణయాత్మక ముందడుగు అని

అభివర్ణించారు. ఇది పూర్తి వ్యవస్థ అనుసంధానం వైపు పయనిస్తుందని, రైతులు సులభంగా సంస్థాగత రుణాలను పొందవచ్చని, పౌరులు ప్రభుత్వ కార్యాలయాలకు పదేపదే వెళ్లాల్సిన అవసరం ఉండదని మంత్రి తెలిపారు.

**S/B – SHIVRAJ SINGH**

**NSD**

**--------------------------**

**RIJIJU YOUTH PARLIAMENT**

పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానమే ప్రపంచంలో అత్యుత్తమ పరిపాలనా రూపమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభివర్ణించారు. పార్లమెంట్ హౌస్ లోని GMC బాలయోగి సభా మందిరంలో 27వ జాతీయ యువ పార్లమెంట్ పోటీ 2025-26లో విజేతలకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జవహర్ నవోదయ విద్యాలయాల విద్యార్థులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే పార్లమెంట్ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వ్యక్తిత్వాన్ని సరైన దిశలో తీర్చిదిద్దే జవహర్ నవోదయ విద్యాలయాల పని తీరుని కిరణ్ రిజిజు ప్రశంసించారు.

**NSD**

**--------------------------**

**SHAH - RAHIM AGA KHAN**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో ప్రముఖ దాత ఐదవ యువరాజు రహీం అగా ఖాన్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సామాజిక అభివృద్ధి, నీటిపారుదల, సహకార సంఘాలు, చిరుధాన్యాలతో సహ్ సహజ వ్యవసాయం, సౌరశక్తి రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై ఇరువురు చర్చించారు. మానవ అభివృద్ధి పట్ల ఉమ్మడి నిబద్ధతతో ముడిపడి ఉన్న అగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ తో తమకున్న బంధాన్ని భారత్ ఎంతో గౌరవిస్తుందని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. సుస్థిరాభివృద్ధి, మానవాళి శ్రేయస్సుకై ఈ భాగస్వామ్యాలను ముందుకు తీసుకెళ్లడంలో ఉమ్మడి నిబద్ధతను మంత్రి పునరుద్ఘాటించారు.

**NSD**

--------------------------

**CRICKET WOMENS ASIA CUP**

మహిళల ఆసియా కప్ క్రికెట్ లో నిన్న రాత్రి దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మొదటి సెమీ-ఫైనల్ మ్యాచ్ లో భారత్ 40 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. 150 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 109 పరుగులు చేసింది. భారత ఓపెనర్ షఫాలీ వర్మ 40 బంతుల్లో 64 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' గా నిలిచింది. కాగా, ఈరోజు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే రెండో సెమీ-ఫైనల్‌లో పాకిస్థాన్, శ్రీలంక జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

--------------------------

**SHUKLA** **MP-I**

**11.09.2026**

**RIJIJU YOUTH PARLIAMENT**

Parliamentary Affairs Minister Kiren Rijiju has described the parliamentary form of democracy as the best form of Governance in the world. He was addressing students of Jawahar Navodaya Vidyalayas after presenting Awards of 27th National Youth Parliament Competition 2025-26 at GMC Balayogi Auditorium in Parliament House. Mr Rijiju also guided the students on the importance of Parliament as a symbol of democracy and stated that parliamentary democracy system is best suited for India, where citizens govern themselves through their elected representatives. He appreciated the work culture of Jawahar Navodaya Vidyalayas which moulds the character of their students in right direction.

Secretary Ministry of Parliamentary Affairs Nikunja Bihari Dhal, Additional Secretary Dr. Satya Prakash, Joint Commissioner of Navodaya Vidyalaya Samiti Sameer Pandey other dignitaries were present on the occasion.

PM Shri Jawahar Navodaya Vidyalaya, Ukhrul-1, Manipur (Shillong Region) became the national winner of 27th National Youth Parliament

Competition, 2025-26.

**CB/ANUPAM/MAIL/0452**

**SHUKLA MP-I 11.09.2026**

**SHAH-RAHIM AGA KHAN**

Union Home Minister Amit Shah met eminent philanthropist Prince Rahim Aga Khan V in New Delhi. They discussed strengthening cooperation in social development, irrigation, cooperatives, natural farming-including millets-and solar energy. In a social media post, Mr Shah said India cherishes its bond with the Aga Khan Development Network, tied by a shared commitment to human development. The Minister also reaffirmed shared commitment to advancing these partnerships for sustainable development and the greater good of humanity.

**CB/RISHU/SUPARNA/0451**

**SHUKLA MP-I 11.09.2026**

**SHIVRAJ-DILRMP 3.0**

Union Minister for Rural Development Shivraj Singh Chouhan has formally launched the Operational Guidelines for the Digital India Land Records Modernisation Programme (DILRMP) 3.0 during a hybrid event in New Delhi. Addressing the gathering, Mr Chouhan stated that DILRMP 3.0 is a decisive step towards improving Ease of Living for rural citizens, farmers, and property owners. The Minister underscored that land in India is deeply tied to emotional and familial identities, making accurate and accessible documentation vital. The Minister noted that DILRMP 3.0 moves from isolated digitization to full system integration, ensuring farmers can secure institutional credit easily and citizens are spared repeated visits to government offices.

**S/B-SHIVRAJ SINGH CHOUHAN**

**CB/RISHU/SUPARNA/0445**

**SHUKLA MP-I**
**11.09.2026**

**SHIVRAJ - SEED ACT**

Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has said that under the proposed new Seed Act farmers' rights are fully protected, with no restrictions on traditional and farmers' seed varieties. He said this while chairing a consultation with leaders of farmer organisations on the proposed new Seed Act from across the country in New Delhi yesterday. Mr Chouhan said that the existing Seed Act was enacted in 1966 and the Seeds Control Order came into force in 1983. He added that the framework is no longer adequate to address emerging challenges such as fake and substandard seeds and gaps in fixing responsibility. The Minister highlighted that around 70 percent of seeds currently fall outside the existing Seed Act and seed-related procedures vary across states.

**CB/ARZOO/SUPARNA/0443**

**SHUKLA MP-I 11.09.2026**

**NADDA-WHO SESSION**

Union Health and Family Welfare Minister Jagat Prakash Nadda has reaffirmed India's commitment to strengthening regional partnership and contributing to collective efforts to build stronger, more resilient, and equitable health systems. The Minister made these remarks while addressing the 79th Session of the WHO Regional Committee for South-East Asia, held in Dili, Timor-Leste virtually. Mr Nadda said that under the leadership of Prime Minister Narendra Modi, India has continued to strengthen primary healthcare, expand access to quality services, and drive focused action on both communicable and non-communicable diseases. He said that the Government is also adopting innovative flexible approaches to improve the availability and retention of specialists in difficult areas including competitive remuneration, difficult area allowances, insourcing of specialty services, performance-based incentive, and fixed-tenure postings. He added, India is leveraging technology to overcome geographical barriers through platforms like eSanjeevani to facilitate teleconsultations, referrals, and continuity of care, particularly for people living in remote and rural areas.

**CB/RISHU/SUPARNA/0432**

**SHUKLA::KAVITA MP-I**

**11.09.2026**

**BRICS SUMMIT**

The 18th BRICS Summit will get underway at Bharat Mandapam in New Delhi tomorrow, with the national capital putting its finishing touches in place for the grand event. The two day Summit will bring together eleven major emerging and developing economies, including Brazil, China, Egypt, Ethiopia, Indonesia, India, Iran, Russia, Saudi Arabia, South Africa, and the UAE. The theme of India's Chairship 2026 is "Building for Resilience, Innovation, Cooperation and Sustainability."

World leaders including Russian President Vladimir Putin, Chinese President Xi Jinping, President of South Africa Cyril Ramaphosa, Egyptian President Abdel Fattah El-Sisi, Indonesian President Prabowo Subianto, Iran President Masoud Pezeshkian, Crown Prince of Abu Dhabi Sheikh Khaled bin Mohamed bin Zayed al Nahyan and Prime Minister of Ethiopia Abiy Ahmed Ali will participate in the Summit. Brazil will be represented by Foreign Affairs Minister Mauro Vieira. Saudi Arabia's Minister of Foreign Affairs, Prince Faisal bin Farhan Al Saud will also participate in the Summit.

**<>CB/SUPARNA/0425**

**JEETENDRA** **NP-I**
**10.09.2026**
**IMF-INDIA**

The International Monetary Fund (IMF) today described India as a key engine of global growth after the country's economy expanded 7.8 per cent in the second quarter, exceeding its expectations and the consensus among other observers. The stronger-than-expected performance was driven by services and exports, even as the economy faced an energy price shock, said Julie Kozak, Director of the IMF's Communications Department.Her comments came in response to questions on India's latest growth figures, its macroeconomic data, and the effect of higher crude oil prices on a major energy importer.Kozak said India's latest GDP release incorporated a new index of industrial production and a new producer price index series. The changes, she said, should improve the country's GDP estimates.The IMF said it was also monitoring the effect of rising oil prices on India's economy. Kozak noted that costlier energy creates pressure for

all oil-importing countries.

IANS/0156HRS

**JEETENDRA** **NP-I**
**10.09.2026**
**ADD NT. BRICS SUMMIT:**

**BRAZIL FOREIGN MINISTER-BRICS**

Minister of Foreign Affairs of BrazilMauro Vieira, , arrived in New Delhi to attend the 18th BRICS Summit, the Ministry of External Affairs informed. The Ministry of External Affairs (MEA) welcomed Brazilian Foreign Minister Mauro Vieira to New Delhi for the 18th BRICS Summit, highlighting the longstanding friendship between India and Brazil and their shared commitment to advancing cooperation across the Global South.

IANS/MEA/0101HRS

**JEETENDRA** **NP-II**
**10.09.2026**
**REV. NT. WOMEN'S ASIA CUP CRICKET**

In Cricket, India produced a brilliant all-round performance to thrash Bangladesh by 40 runs in the first semi-final of the Women's Asia Cup 2026 at the Dubai International Cricket Stadium tonight. India's victory secured their place in the Women's Asia Cup 2026 final, with the second semi-final between Sri Lanka and Pakistan determining their opponents.

Chasing a target of 150 runs, Bangladesh struggled to build momentum as India's bowlers kept the pressure on and made 109 for the loss of seven wickets in the stipulated twenty overs. Shorna Akter unbeaten 22 was the top scorer for Bangladesh. For India, Deepti Sharma scalped three wickets, Nandani Sharma took two wickets while Shree Charani and Prema Rawat claimed a wicket each.

Earlier, Bangladesh won the toss and opted to field. Put in to bat, India posted 149/6 in 20 overs, with opener Shafali Verma anchoring the innings with a fluent 64 off 40 balls. She was declared Player of the Match. The victory sets up a mouth-watering final for Team India.

In the second semi-final tomorrow, Pakistan will face Sri Lanka at the Dubai International Cricket Stadium. The match will start at 8PM Indian

Standard Time. The winner of that contest will meet India in the final on Sunday. With strong all-round contributions and a dominant bowling display, India have underlined their credentials as favourites to lift the Women's Asia Cup 2026 title.
CRICBUZZ/NET/0003HRS

**BS EP-1 10-09-2026**

**GOYAL- RUSSIAN COUNTERPART**

Commerce and Industry Minister Piyush Goyal has called for an accelerated India-Russia economic and industrial partnership, with both countries working towards achieving hundred billion US dollar mark in bilateral trade and 50 billion dollars in two-way investment by 2030. Addressing the INNOPROM India 2026 Co-Chair Plenary Session with Russian Minister of Industry and Trade Anton Alikhanov in New Delhi today, Mr Goyal said that the targets set by the two Heads of State would measure the performance of governments and businesses of both countries.

He said that country's exports including aquatic products, vegetables, coffee, tea, spices and milling products to Russia have increased significantly. On investment, Mr Goyal said that the India-Russia priority investment projects mechanism is tracking 40 live projects in advanced manufacturing, energy, mining, railways and emerging technologies. He urged Russia to facilitate greater Indian investment in pharmaceuticals, IT, artificial intelligence, services, engineering and railways.

**<><>ARZOO/ANAND/2015 HRS**

**SHUKLA MP-I 11.09.2026**

**VP-UT VISIT**

Vice President CP Radhakrishnan will undertake a two-day visit to Dadra and Nagar Haveli and Daman and Diu beginning today. During his visit, the Vice-President will attend a public function at Dr. A.P.J. Abdul Kalam Government College, Silvassa. The Vice President will also visit key

institutions including Swami Vivekananda Vidya Mandir and the NAMO Medical Education and Research Institute in Silvassa, and the recently inaugurated Namo Hospital in Daman. He will also visit important tourism and waterfront development sites, including Daman Night Market, Ramsetu Seafront and Namopath Seafront.

**CB/RISHU/AKSHIT/0621**